www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

సంపుటి - 2 సంచిక -181 గురువారం 12 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## తెలంగాణ సీఎంను కలిసిన ఏపీ డిప్యూటీ సీఎం

వరద బాధితుల సహాయం రూ.కోటి చెక్కు అందజేత



హైదరాబాద్: సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్ లోని రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన పవన్.. సీఎంతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తెలుగు రాష్ట్రాలను వణికించిన వరదలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు.

మిగతాది 2లో...

## చెరువుల్ని వదలకుంటే

# చెరసాలకే!

- కబ్జాదారులు ఎంతటివారైనా వదలం
- స్టే తెచ్చినా కోర్టులో కొట్లాడతాం
- గౌరవంగా ఆక్రమణల నుంచి తప్పుకోవాలి
- మూసీ ఆక్రమణలను తొలగించి 11వేల మంది బాధితులకు డబుల్ బెడ్‌రూములిస్తాం
- మరో 35 వేల ఉద్యోగాల భర్తీ
- పోలీసుల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

ఎస్ఐల దీక్షాంత్ పరేడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





2 లో

## బీజేపీ గెలిస్తే కేసీఆర్‌కు చుక్కలు చూపించేవాళ్ళం

: బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు



2 లో

## తెలుగు రాష్ట్రాల్లో వరదనష్టంపై నివేదిక

నివేదికను అమిత్‌షాకు అందించిన శివరాజ్



న్యూఢిలీ సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరించారు. బుధవారం న్యూడిల్లీలో వరద నష్టానికి సంబంధించిన ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అందజేశారు. ఈ విషయాన్ని మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఎడ తెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో వరద నీరు పోటెత్తింది. దీంతో తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఆంధప్రదేశ్‌లోని ఉమ్మడి కృష్ణా జిల్లా అతలాకుతలమయ్యాయి. దీంతో ఆ యా జిల్లాలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి.

మిగతాది 2లో...

## ప్రస్తుతానికి రూ. 5,438 కోట్లు!

వరద నష్టంపై కేంద్ర బృందానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక

- ఇంకా నష్టం లెక్కలు తీస్తున్నాం..
- వరదలపై వేగంగా స్పందించి ప్రాణనష్టాన్ని తగ్గించగలిగామని వెల్లడి
- ఎన్డీఆర్ఎఫ్ తరహా ప్రత్యేక బృందాల ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి
- సచివాలయంలో సీఎస్‌తో భేటీ అయిన కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని బృందం



హైదరాబాద్: సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణలో సంభవించిన నష్టం విలువ రూ.5,438 కోట్లుగా ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశామని కేంద్ర బృందానికి రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. పూర్తిస్థాయి అంచనా ప్రక్రియ కొనసాగుతోందని, ఇంకా నష్టం లెక్కలు తీస్తున్నామని వివరించింది. ముంపు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు వేగంగా సాగేందుకు, బాధితులందరికీ సాయం అందేందుకు వీలుగా మార్గదర్శకాలను సులభతరం చేయాలని కోరింది.

మిగతాది 2లో...



## గాలిలో దీపంలా విద్యావ్యవస్థ : కెటిఆర్

హైదరాబాద్: సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ గాలిలో దీపంలా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సార్లు లేని బడులు, లెక్చరర్లు లేని కాలేజీలు, చివరకు చాక్‌పీసులు–, డస్టర్లులేని స్కూళ్లు, అద్దె చెల్లించలేదని కాలేజీకి తాళాలు, రోడ్లపైకి విద్యార్థులు తెలంగాణలో కనిపిస్తున్నారని తెలిపారు.

మిగతాది 2లో...

## వృద్ధులకు ఆరోగ్య బీమా

కేంద్ర మంత్రి మండలి ఆమోదం

న్యూఢిలీ సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: దేశంలో ఇకపై 70 సంవత్సరాలు పైబడ్డ వారందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తారు. 70 ఏండ్లు, అంతకు మించిన వయస్కులైన పౌరులను ఆరోగ్య బీమా కల్పన సంబంధిత ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన (ఎబి పిఎం జెఎవై) పరిధిలోకి చేరుస్తారు. బుధవారం ప్రధాన మంత్రి మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశంలో ఈ కీలక నిర్ణయానికి ఆమోదం దక్కింది. ఈ వివరాలను కేబినెట్ భేటీ తరువాత సమాచార ప్రసారాల మంత్రి అశ్వనీ వైష్ణవ్ విలేకరులకు తెలిపారు. ఆదాయ పరిమితి వంటి నిబంధనలకు అతీతంగా వయోవృద్ధులను ఈ స్కీం పరిధిలోకి చేర్చుతారు. దీని వల్ల దేశంలోని నాలుగున్న కోట్ల కుటుంబాలకు చెందిన మొత్తం 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య చికిత్సల ప్రయోజనం చేకూరుతుంది. ఈ ఆరోగ్య బీమా యోజన పరిధిలోకి వచ్చేవారికి రూ 5 లక్షల వరకూ ఉచిత ఆరోగ్య చికిత్సలకు వీలుంటుంది. 70 ఏండ్లు పైబడ్డ వారికి ఈ పథకం ఉపయోగపడేలా వారికి నూతన రీతిలో ప్రత్యేకంగా ఉండే కార్డులను జారీ చేస్తారు. దీనికి



సంబంధించి ఏర్పాట్లు చేపడుతారని అధికారులు ఆ తరువాత తెలిపారు. కాగా దేశంలో ఎలక్ట్రానిక్ వాహనాల వాడకం పెంచేందుకు వీలుగా ప్రతిపాదించిన పిఎం ఈ డ్రైవ్ పథకానికి కూడా కేంద్రం సమ్మతి తెలిపింది. దీనికి రూ 11వేల కోట్ల వరకూ కేటాయించారు. ఇక 31,350 మెగావాట్ల ఉత్పత్తి లక్షపు జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి రూ 12,461 కోట్ల వనరులకు కేంద్రం ఆమోదం దక్కింది.

## 'యాదాద్రి'లో డిసెంబర్‌లోగా విద్యుదుత్పత్తి



డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

నల్లగొండ: సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: వచ్చే ఏడాది మార్చి 31 నాటికి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని అన్ని యూనిట్ల (ఐదు)లో విద్యుదుత్పత్తి ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు.వచ్చే డిసెంబర్ నాటికి మూడు యూనిట్ల ద్వారా 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తిని ప్రా రంభించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నా రు.

మిగతాది 2లో...

# ప్రస్తుతానికి రూ. 5,438 కోట్లు!

(మొదటి పేజి తరువాయి)
రాష్ట్రంలో వరదల ప్రభావాన్ని అంచనా వేసేందుకు కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం హైదరాబాద్‌కు వచ్చింది. తొలుత వరద నష్టంపై సచివాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించింది. అనంతరం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో భేటీ అయింది. ఈ సందర్భంగా అధికారులు రాష్ట్రంలో వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి వివరించారు.
వాతావరణ శాఖ నుంచి హెచ్చరికలు అందిన తర్వాత, తక్కువ సమయంలోనే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని... వేగంగా తీసుకున్న చర్యలతో ప్రాణనష్టాన్ని తగ్గించగలిగామని సీఎస్ ఈ సందర్భంగా చెప్పారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు నిరంతరం పరిస్థితిని సమీక్షించారని తెలిపారు. పునరావాస కార్యక్రమాల కోసం నిధులను వెంటనే విడుదల చేశామన్నారు. ప్రత్యేక బృందాల ఏర్పాటుకు సహకరించండిఅత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్డీఆర్ఎఫ్‌తో సమానంగా రాష్ట్రంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారని కేంద్ర బృందానికి సీఎస్ వివరించారు. ఈ బృందాలకు శిక్షణ, ఇతర సౌకర్యాల కల్పనలో కేంద్రం సహకరించాలని కోరారు. భారీ వర్షాల సమయంలో ఎయిర్ రెస్క్యూ ఆపరేషన్ల నిర్వహణకు సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో 332 హెక్టార్ల విస్తీర్ణంలో పెద్ద సంఖ్యలో చెట్లు కూలిపోయిన అంశాన్ని కేంద్ర బృందానికి వివరించారు. దీంతో చెట్లు కూలిన ఘటనకు మూలకారణాన్ని తెలుసుకునేందుకు సమగ్ర అధ్యయనం చేయాలని సీఎస్‌కు కేంద్ర బృందం సూచించింది. ఇక వరదల కారణంగా సంభవించిన నష్టాలు, ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని కేంద్ర బృందానికి రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందకుమార్ వివరించారు. సమావేశం అనంతరం క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకునేందుకు కేంద్ర బృందం ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు వెళ్లింది.

# ‘యాదాద్రి’లో డిసెంబర్‌లోగా విద్యుదుత్పత్తి

(మొదటి పేజి తరువాయి)
మిగతా రెండు యూనిట్లలో మార్చి 31 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తామని చెప్పారు.
బుధవారం మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రెండో యూనిట్ ఆయిల్ సింక్రనైజేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాంట్ పనుల పురోగతిపై అ్యధికారులతో సమీక్షించారు. అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.
మార్చి 31కి విద్యుదుత్పత్తిని ప్రారంభించేందుకు సివిల్ పనులతోపాటు రైల్వే లైన్, రోడ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు భట్టి చెప్పారు. బొగ్గు రవాణా వ్యయాన్ని తగ్గించేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇదే వేగంతో ప్రాజెక్టు పనులు పూర్తిచేసి యూనిట్ విద్యుత్తును రూ. 6.35కు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రాజెక్టు భూనిర్వాసితులకు భూసేకరణ నిధులతోపాటు, ప్రాజెక్టులో ఉద్యోగాలు కల్పిస్తామని, ఇచ్చిన మాట ప్రకారం వారి కుటుంబాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. 2015 జూన్ 8న థర్మల్ పవర్ ప్లాంట్ పనులకు శంకుస్థాపన జరగ్గా, 2017 అక్టోబర్‌లో పనులు ప్రారంభమైనట్లు చెప్పారు. 2020 అక్టోబర్ నాటికి 2 యూనిట్లు, 2021 నాటికి మూడు యూనిట్లు పూర్తి చేయాలని చేయాల్సి ఉన్నా.. చేయలేదన్నారు. దీంతో ఇప్పుడు ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆర్థిక భారం పడిందని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం గత ప్రభుత్వ చిత్తశుద్ధి లోపమేనని మండిపడ్డారు. గత ప్రభుత్వం 50 శాతం దేశీయ బొగ్గును, 50 శాతం విదేశీ బొగ్గును వినియోగించాల్సి ఉండగా, దానికి విరుద్ధంగా నూటికి నూరు శాతం దేశీయ బొగ్గును వినియోగించిందని, దీంతో పర్యావరణ వేత్తలు కేసు వేశారన్నారు. అందువల్లే ఎన్జీటీ క్లియరెన్స్‌ను సస్పెండ్ చేసిందని వివరించారు. అప్పటి ప్రభుత్వం తగిన చర్యలు చేపడితే ఆలస్యమయ్యేది కాదని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఎన్జీటీ క్లియరెన్స్‌ను తీసుకోవడంతోపాటు, ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.
తద్వారానే ఆయిల్ సింక్రనైజేషన్ చేసే స్టేజీకి తెచ్చినట్లు పేర్కొన్నారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. పవర్ ప్లాంట్ పనులను గత ప్రభుత్వం ఆలస్యం చేసిందని, తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పనులను పూర్తి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జెన్‌కో ఎండీ రోనాల్డ్ రోస్, నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొన్నారు.

# చెరువుల్ని వదలకుంటే చెరసాలకే!

హైదరాబాద్: సెప్టెంబర్ 11,ప్రజావినికిడి:
‘చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయి. వరదలతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయి. ఫాంహౌస్‌ల నుంచి వచ్చే డ్రైనేజీని గండిపేటలో కలుపుతున్నారు. అందుకే చెరబట్టిన వారి నుంచి చెరువులను విడిపిస్తున్నాం. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదిలేయాలని ఆక్రమణ దారులకు విజ్ఞప్తి చేస్తున్నా..లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతాం. నాలాలపై ఆక్రమణలను కూడా తప్పనిసరిగా కూల్చేస్తాం.
కూల్చివేతలపై స్టే తెచ్చుకుంటే కోర్టుల్లో కొట్లాడతాం. అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడం..’అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. చెరువులు, నాలాల ఆక్రమణలు తొలగించే లక్ష్యంతోనే హైడ్రాను ఏర్పాటు చేశామని, ఆక్రమణదారులు ఎంత గొప్పవారైనా చర్యలు తప్పవని చెప్పారు. ఇదే తమ ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో నిర్మాణాలను క్రమబద్ధం చేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.
రాజా బహదూర్ వెంకటరామారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో బుధవారం నిర్వహించిన ఎస్‌ఐల దీక్షాంత్ పరేడ్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 145 మంది మహిళలు సహా 547 మంది సివిల్ ఎస్‌ఐలు, రిజర్వ్ ఎస్‌ఐలు, ఏఎస్‌ఐల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. శిక్షణలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ట్రోఫీలను బహూకరించారు. పాసింగ్ అవుట్ పరేడ్ కమాండర్‌గా వ్యవహరించిన పల్లి భాగ్యశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు.
‘పోలీస్ ఉద్యోగాన్ని కేవలం ఉద్యోగ బాధ్యతగా మాత్రమే కాదు.. రాష్ట్ర ప్రజలను కాపాడే ఉద్యోగంగా, భావోద్వేగంతో చూడాలి. ప్రకృతి విపత్తులైనా, శాంతిభద్రతల సమస్యలైనా, ఏ ఇతర సమస్య వచ్చినా ముందుగా అందుబాటులో ఉండేది పోలీసులే. ఆ మేరకు ప్రజల్లో విశ్వాసాన్ని, పోలీసులపై గౌరవాన్ని పెంచేలా పనిచేయాలి. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపాలి. సైబర్ నేరాలకు తావులేకుండా యువ పోలీస్ అధికారులు పనిచేయాలి.
డ్రగ్స్, గంజాయి పేరు వింటేనే వెన్నులో వణుకు పుట్టాలి. ఆక్రమణల కూల్చివేతలు, డ్రగ్స్ కట్టడి సహా ప్రభుత్వ అన్ని నిర్ణయాలను అమలు చేయాల్సిన బాధ్యత యువ అధికారులపై ఉంది. కాస్మొటిక్ పోలీసింగ్ కాదు.. కాంక్రీట్ పోలీసింగ్ అవసరం. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది బాధితులతోనే.. నేరస్తులతో కాదు. మీ అందరినీ చూస్తోంటే తెలంగాణ డ్రగ్స్ రహితంగా మారుతుందన్న విశ్వాసం కలుగుతోంది..’అని సీఎం అన్నారు.

### రెండు రెసిడెన్షియల్ పోలీస్ స్కూళ్లు

‘సైనిక్ స్కూళ్ల మాదిరిగా హైదరాబాద్, వరంగల్‌లో ఒక్కొక్కటి 50 ఎకరాలతో రెండు రెసిడెన్షియల్ పోలీస్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం. హోంగార్డు నుంచి డీజీపీ పిల్లల వరకు ఉచితంగా చదువుకునే ఏర్పాటు చేస్తాం. ఇందుకు సంబంధించి డీజీపీ జితేందర్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి చర్యలు తీసుకోవాలి..’అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### ఏడాది చివర్లో కొత్తగా 35 వేల ఉద్యోగాలు

‘కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడులు తీసుకురావడమే కాదు.. రైతన్నలు, నేతన్నలు, గీతన్నలను ఆదుకుంటోంది. కేవలం 28 రోజుల్లోనే 22.22 లక్షల రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణమాఫీ చేశాం. తెలంగాణ వచ్చినా గత తొమ్మిదేళ్లలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. గతంలో జిరాక్స్ సెంటర్లలో టీజీపీఎస్సీ ప్రశ్నపత్రాలు లభించే దారుణ పరిస్థితి ఉండేది. మా ప్రజా ప్రభుత్వంలో నిర్వహిస్తున్న ఉద్యోగ పరీక్షలపై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవు.
కాగా పోలీస్ అకాడమీలో శిక్షణ సంబంధిత వివరాలను పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర సీనియర్ అధికారులు, యువ ఎస్‌ఐల కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎంను కలిసిన ఏపీ డిప్యూటీ సీఎం

వరదల నేపథ్యంలో బాధితులను ఆదుకోవడానికి తెలుగు రాష్ట్రాలకు పవన్ కల్యాణ్ భారీ విరాళం ప్రకటించిన విషయం తెలిసిందే. తెలంగాణలోని వరద బాధితులకు ఇటీవల ఆయన రూ. కోటి విరాళం ప్రకటించారు. తాజాగా బుధవారం ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి ఇచ్చారు. అనంతరం వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యలపై కొద్దిసేపు చర్చించినట్లు సమాచారం.

# బీజేపీ గెలిస్తే కేసీఆర్‌కు చుక్కలు చూపించేవాళ్ళం

హైదరాబాద్: సెప్టెంబర్ 11,ప్రజావినికిడి:
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తోపు అని అనుకున్నానని... కానీ కేసీఆర్‌ను జైల్లో పెట్టడం ఆయనకు సాధ్యం కావడం లేదని కేంద్ర సహాయమంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శేరిలింగంపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్ సంగతి చూసేవాళ్లమన్నారు. అంకుశం సినిమాలో లాగా కేసీఆర్ కుటుంబానికి చుక్కలు చూపించేవారమన్నారు. కానీ రేవంత్ రెడ్డికి చేతకావడం లేదన్నారు. ఢిల్లీకి వెళ్లి ఎవరిని పట్టుకోవాలో వారిని పట్టుకుంటే కథ క్లోజ్ అవుతుందన్నారు. ఇలాంటి విషయాల్లో కేసీఆర్ మాత్రం ఆరితేరిన వ్యక్తి అన్నారు. ఎక్కడ ఎవరి జుత్తు పట్టుకోవాలో... ఎక్కడ ఎవరి కాళ్లు పట్టుకోవాలో కేసీఆర్‌కు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు. తెలంగాణకు పట్టిన దశమ గ్రహం కేసీఆర్... ఆయన నవగ్రహ యాగాలు చేయడమేంటని వ్యాఖ్యానించారు. తమపై నాన్ బెయిలబుల్, రౌడీషీట్ కేసులు పెట్టిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. ఓ వైపు వరదలకు తెలంగాణలోని ప్రజలు అల్లాడిపోతుంటే కేసీఆర్ మాత్రం రీఎంట్రీ కోసం యాగాలు చేయడం ఏమిటన్నారు. కేసీఆర్‌కు ప్రజలు నో ఎంట్రీ బోర్డ్ పెట్టేశారని ఎద్దేవా చేశారు. అసలు కేసీఆర్ బయటకే రావడం లేదన్నారు. హైడ్రాతో మంచి జరుగుతోందా... చెడు జరుగుతోందా? కానీ ఈ అంశంపై ఆయన స్పందించలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలను కూల్చుతున్నారు సరే... మరి అనుమతులు ఇచ్చిన వారి సంగతి ఏమిటని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో వరదనష్టంపై నివేదిక

## నివేదికను అమిత్‌షాకు అందించిన శివరాజ్

(మొదటి పేజి తరువాయి)
పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. దాంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. నేపథ్యంలో ఆ యా రాష్ట్రాల్లోని ఆ యా జిల్లాల్లో ఇటీవల కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో సైతం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులతో కేంద్ర మంతి చౌహాన్ భేటీ అయ్యారు. వరద నష్టంపై ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి నివేదిక అందజేశారు. రోవైపు తెలుగు రాష్ట్రాల్లో వరద సాయం కింద రూ. 3,300 కోట్ల తక్షణ సాయన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సాయాన్ని వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపింది. ఇంకోవైపు ఈ వరద విపత్తుపై తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ఉద్యోగ సంఘాలు సైతం స్పందించాయి. టాలీవుడ్ పరిశ్రమకు చెందిన పలువురు నటీనటులు సైతం భారీగా ఆర్థిక సాయాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## గాలిలో దీపంలా విద్యావ్యవస్థ: కెటిఆర్

(మొదటి పేజి తరువాయి)
తెలంగాణలో విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలకు సంబంధించిన పలు వార్త కథనాలను షేర్ చేశారు. పదుల సంఖ్యలో ఢిల్లీకి చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి మీ సొంత నియోజకవర్గంలో అధ్యాపకులు లేక విద్యార్థులు టీసీలు తీసుకుని వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులకు ఖర్చు చేయాల్సిన సొమ్ము తెలంగాణ ఎన్నికలకు : వాల్మీకీ స్కామ్ పైసలే తెలంగాణ కాంగ్రెస్ మొన్న లోక్‌సభ ఎన్నికల్లో వాడిందని ముందు నుంచి తాము అన్నదే నిజమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వాల్మీకి కుంభకోణంలో కాంగ్రెస్ నేత, కర్ణాటక మాజీ మంత్రి బీ నాగేంద్రనే కీలక సూత్రధారి అని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన చార్జిషీట్‌లో నిర్ధారించిందని కేటీఆర్ అన్నారు. ఆ సొమ్ము తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మొన్న లోక్‌సభ ఎన్నికల ఫండింగ్ కోసం ఉపయోగించిందని పేర్కొన్నారు దర్యాప్తు సంస్థలు వాల్మీకి స్కామ్ నిజాలు నిగ్గుతేల్చాలని, దోషులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. ‘మంచినీళ్లను కూడా వదలని జూటా కాంగ్రెస్‘ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రాజ్యంలో ప్రతి పేదవాడి బతుకు ఆగమవుతోందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటినీ వరుసగా రద్దు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంచినీళ్ల పథకానికి కూడా తూట్లు పొడిచిందని ధ్వజమెత్తారు. గృహజ్యోతి పథకానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన 20 వేల లీటర్ల ఉచిత మంచి నీటి పథకంపై కూడా కుట్రలు చేసిందని ఆరోపించారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

### టిడిపి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు..

### షాద్ నగర్ 8వ వార్డులో వినాయక మండపం వద్ద అన్నదానం..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
అన్నం పరబ్రహ్మ స్వరూపం అని టిడిపి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. పట్టణంలోని ఎనిమిదో వార్డులో మల్చలం బిక్షపతి ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే, పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సాయికృష్ణ,మల్చలం బిక్షపతి,యువ నాయకులు సుధీర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన

# నిప్పు కణిక చాకలి ఐలమ్మ

### :శ్యామల యాదగిరి..

ప్రజావినికిడి,(నాగోల్):
జైపూరి కాలనీ కమ్యూనిటీ హాల్ లో వైస్ ప్రెసిడెంట్ పగిడిమర్రి శంకర్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామల యాదగిరి హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు,చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని ప్రెసిడెంట్ శ్యామల యాదగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాహుల్ పోతని ట్రెజరర్ బంద వేణుగోపాలకృష్ణ ఆర్గనైజర్ జంగాల శివకుమార్ యాదవ్, లక్ష్మణ్,రవి కులకర్ణి ప్రవీణ్ నరసింహ చారి నర్సింగ్,వినోద్, శ్రీశైలం,మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 12 సెప్టెంబర్ 2024

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య వినోభా భావే జయంతి..

**స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన భారతీయ సంఘ సంస్కర్త..**

**సమాజసేవ, అహింసామార్గం, గోరక్షణ, ఆధ్యాత్మకథోరణి, కుష్టివ్యాధిగ్రస్థులకు సహాయసహకారాలుభూదానోద్యమం . యిలా ఎన్నో సేవలను అందించిన వినోబా భావే :మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు.**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
ఆచార్య వినోభా భావే చిన్ననాటి నుండే భారత స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాలోన్న వ్యక్తి, అదే విదంగా మహాత్మా గాంధీ యొక్క గొప్ప శిష్యుడు,భారత దేశంలోనే అహింసా మరియు హక్కుల న్యాయవాది అని బక్కని నర్సింలు కొని యాడారు.ఆచార్య వినోభా భావే జయంతిని పురస్కరించుకుని షాద్ నగర్ పద్మశాలి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు హాజరై భావే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దేశానికి భావే చేసిన సేవలను కొనియాడారు.
1951 ఏప్రిల్ 18 న యాదాద్రి భువనగిరి జిల్లాలో వినోబా భావే పోచంపల్లి మండలంలో ప్రవేశించాడు. మొట్టమొదటి సారి భూదానోద్యమం ఇక్కడే నుండే ప్రారంభించబడింది. అందుకే దీనికి భూదాన్ పోచంపల్లి అని పిలుస్తారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పోచంపల్లిలోకి మొదటి సారి వినోబా భావే ప్రవేశించినప్పుడు అతన్ని గ్రామస్తులు స్వాగతించారు. కొంత కాలం పోచంపల్లిలో ఉన్నాడు.ఆయన అక్కడ 75% కంటే ఎక్కువ మంది భూమిలేని పేద గ్రామస్తులు ఉన్నారని తెలుసుకున్నారు. గ్రామస్తులు అతన్ని కలవటానికి వచ్చి 80 ఎకరాల (సగం తడి భూములు, ఇంకో సగం పొడి భూములు) భూమి కావాలని అడిగారు. అప్పుడు వినోబా భావే అందరు గ్రామస్తులకు ప్రభుత్వమే ఎందుకు సహాయం చేయాలి. భూస్వాములు తోటి పేదలకు సహాయ పడవచ్చుకదా అని అన్నారు. అప్పుడు వెంటనే వెదిరె రామచంద్రారెడ్డి అనే ఒక భూస్వామి నేను పేదలకు100ఎకరాల భూమి ఇస్తాను అన్ని వాగ్దానంచేశాడు. దీనితో,భారతదేశ భూసమస్యను పరిష్కరించే సామర్థ్యం ఈ ఉద్యమానికి ఉందని వినోబాభావే అనుకున్నాడు.అక్కడ ఆ విధంగా భూదాన్ ఉద్యమం మొదలైయింది.
విప్లవాలకు ఆధ్యాత్మికభావాలే మూలం..మానవుల హృదయాలని, మనస్సులని ఏకీకృతం చేయడానికే నా కార్యక్రమాలపై దృష్టి పెట్టడం జరిగింది. ప్రశాంతత అనేది మానసికం, ఆధ్యాత్మకం.ఈ ధోరణులనుంచే మానవుల వ్యక్తిగత జీవితాల్లో ప్రవేశిస్తాయి. ప్రపంచగమనం వీటిపైనే ఆధారపడింది.జై జగత్! విశ్వానికి విజయం! బీదప్రజల హృదయాలను సుసంపన్నంగాను, సంపన్నప్రజల హృదయాలను బీదతనంతోను భగవంతుడు సృష్టించడం విడ్డూరం, ఆశ్చర్యకరం.ప్రజాశక్తి, ప్రజాబలం సంకల్పంగా సాధించాలి. హింసాయుత, బలవంతపు అధికారిక రాజ్యపాలనం ఆహ్వానించదగ్గది కాదు.ఏదేశమైనా, సైన్యం,యుద్ధసామగ్రి బలంతో కాక, నైతినబలంతో సమర్ధించుకోవాలి. పాతపడిన యుద్ధసామగ్రితో కొత్త యుద్ధాలు చేయగలగడం అసాధ్యం.ప్రభుత్వాల తప్పిదాలపై విమర్శించ వలసిన పని నాకు లేదు.మంచి పనులని అనుకున్నవాటిపై నా విమర్శ ఉంటుంది. విప్లవవాదాన్ని ప్రభుత్వమే ప్రచారం చేస్తుంది అన్న భావం, భావన ఎన్నటికీ రానీయకూడదు. అహింసా విధానాలపై నిదానధోరణిని అవలబించకూడదు. అహింసామార్గం ద్వారా,అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే, కాలయాపన,జాప్యం శతృవులు అనే అనుకోవాలి. పట్టు ఎంతమాత్రం సడలకూడదు. మెతకదనం,పసలేని, ప్రభావంలేని అహింసావిధానాలను అవలంబించినందువల్ల ప్రస్తుత స్తబ్ధత కొనసాగే ప్రమాదంతోపాటు, పెరుగుదల,అభివృద్ధి చతికిలబడతాయి. చివరకు పరాజయం, నిరాశ తప్పవు. సమాజసేవ, అహింసామార్గం, గోరక్షణ, ఆధ్యాత్మకథోరణి, కుష్టివ్యాధిగ్రస్థులకు సహాయసహకారాలు, భూదానోద్యమం, యిలా ఎన్నో సేవలను అందించిన వినోబా భావే వివాదం లేని పరమాచార్యులు. భారతదేశానికి ప్రధానాచార్యులలో ఒకరు అని కచ్చితంగా చెప్పవచ్చు అని అన్నారు.ఈ
కార్యక్రమంలో ఆంద్ర జ్యోతి విలేఖరి లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఎల్.కుమార్, సాయిశ్వర్ రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట జనార్ధన్,కో ఆప్షన్ మెంబెర్ అలాగే పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వొగ్గు కిషోర్,మాజీ జెడ్పిటిసి సాయికృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు గంగిరెడ్డి,ప్రధాన కార్యదర్శి చెన్న బాలరాజ్,కోశాధికారి బాస రాజేందర్, యువజన సంఘం అధ్యక్షుడు ఇశ్నగారి హరి కుమార్,పాలది శివ,భువనగిరి భాస్కర్,కోట పాండురంగం,దాస రమేష్,ఉడుత సత్యనారాయణ, గుండు నారాయణ, కొత్తకోట కౌన్సిలర్ భరత్ భూషణ్ తదితరులు పాల్గోన్నారు.

# నిమజ్జన కార్యక్రమంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి..

**ముస్సిపాలిటీ ఆధ్వర్యంలో బొబ్బిలి,పెరుమళ్ల చెరువు వద్ద నిమర్జనానికి అన్ని ఏర్పాట్లు..**

**బొబ్బిలి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..**

**మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):ప్రతినిధి,రమేష్.
గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సూచించారు. మున్సిపాలిటీలోని బొబ్బిలి చెరువు వద్ద నిమర్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న,కౌన్సిలర్ బచ్చలి నర్సింహా, నాయకులు చెట్ల నర్సింహా,శేఖర్, శ్రీశైలం,రవి, అధికారులతో కలిసి పరిశీలించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బొబ్బిలి, పెరుమళ్ల చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమర్జనం కోసం క్రేన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, భక్తులు ఈ అవకాశానికిసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెరువుల వద్ద అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని వివరించారు.గణేష్ నిమర్జనం కార్యక్రమంలో తగిన జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని, నిమర్జనం కార్యక్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.

# అల్మాస్గూడ హనుమాన్ దేవాలయం దగ్గర శ్రీ వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న

**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..**





ప్రజావినికిడి,(బడంగ్పేట్):
బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ లో శ్రీ రామాంజనేయ భక్త భజన మండలి ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం దగ్గర జరుగుచున్న "శ్రీ వినాయకుని ప్రత్యేక పూజా" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డి కి శ్రీ రామాంజనేయ భక్త భజన మండలి సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న తదానంతరం సబితా ఇంద్రారెడ్డి కి వేద పండితులు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, గణనాధుని దయవలన సర్వ ఆటకంములు తొలగి సర్వ కార్య విజయాలు కలిగిసర్వ జనసర్వ సౌఖ్యాలతో వర్ధిల్లాలని గణనాధుని ని ప్రార్ధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు శ్రీ రామాంజనేయ భక్త భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి శ్రీనివాస ఆస్పత్రి ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజావినికిడి, (ముషీరాబాద్): శ్రీ సాయి శ్రీనివాస స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నారాయణగూడ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజర్ వేణు గోపాల్ మాట్లాడుతూ గత 12 ఏళ్ల నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా తమ ఆస్పత్రి వద్దకు వచ్చిన పేషంట్లకు అన్ని రకాల చికిత్సలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి గణేశుని ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు మాట్లాడుతూ, అన్నదాన కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆస్పత్రిలో చికిత్సకోసం వచ్చిన ప్రతి పేషంట్స్ కు ఇక్కడ నాణ్యమైన చికిత్సను అందజేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఇక్కడ వైద్యం చేసుకోవాలని సూచించారు.ఈ
కార్యక్రమంలో డాక్టర్లు ప్రశాంత్,టీ.రామకృష్ణ, శశికాంత్,సచిన్, శ్రవణ్, మురళీ మోహన్,ఉమేష్, బాలకృష్ణ,శివకుమార్, గణేష్,సరిత,స్వాతి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు బేసిక్ పే ఇవ్వడంపై

# ప్రభుత్వ ఉద్యోగుల హర్షం



ప్రజావినికిడి, (నాంపల్లి): రాష్ట్రంలో భారీ వర్షాలతో విపత్తు సంభవించడం వల్ల రాజేంద్ర నగర్ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు బేసిక్ పేను రాజేంద్ర నగర్ తాత్కాలిక జేఏసీ చైర్మన్ ఎం.శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉద్యోగులు,వెటర్నరీ యూనివర్సిటీ ఉద్యోగులు,హార్టికల్చర్ యూనివర్సిటీ ఉద్యోగులు,వాలంటరీ ఉద్యోగులు,అపార్ట్ ఉద్యోగులు,ఎస్ టిఓ ఉద్యోగులు,ఎమ్మార్వో ఆఫీస్ ఉద్యోగులు, ఇటిసి ఉద్యోగులు, ఇతర సంస్థల ఉద్యోగులు పాల్గొని రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ మారం జగదీష్, జనరల్ సెక్రెటరీ ఎస్. ఎం.హుస్సేన్ (ముజీబ్),ఏలూరు శ్రీనివాస్ కు మద్దతునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జెఎసి కన్వీనర్ ఎస్.యాదయ్య ముదిరాజ్, రాజేంద్రనగర్ పెన్షనర్స్ అసోసియేషన్ అంజయ్య గౌడ్,వివిధ సంస్థల ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి..





ప్రజావినికిడి,(మీర్పేట్): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మంత్రాలు చెరువు దగ్గర గణేష్ నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి. పి.సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,గణేష్ విగ్రహాల నిమజ్జనాలలో ఎలాంటి అపశ్రుతులు, అవాంతరాలు, ప్రమాదాలు తలెత్తకుండా నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే విగ్రహాల నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి నిమజ్జనానికి విచ్చేసిన భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ.అర్కల కామేష్ రెడ్డి గారు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ రామిడి రామిరెడ్డి గౌరవ కార్పొరేటర్లు,మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల సందర్శనలు

**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..!!**





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్లో వివిధ కాలనీలల్లో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయక మండపాలను సందర్శించిన కాలనీల పేర్లు క్రింద పేర్కొనబడినవి:- హిమపురి కాలనీ ఫేస్-2 చండీశ్వరీ కాలనీ. ప్రశాంత్ నగర్. శ్రీరామ్ నగర్ కాలనీఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సభ్యులు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.




# నూతన సిసి రోడ్డు నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయండి..

**కార్పొరేటర్ పవన్ కుమార్..**

ప్రజావినికిడి,(కొత్తపేట):
బుధవారం రోజు నాగేశ్వర్ నగర్ కాలనీ,వైష్ణవి నగర్ కాలనీ లో వేస్తున్నటువంటి నూతన సిసి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ రోడ్డు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని మహాగణపతి నిమజ్జన శోభాయాత్రలకు ఎటువంటి ఆటంకం కలగకుండా,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేలా చూడాలని కార్పొరేటర్ స్థానిక ఎ ఈ మాత్రు నాయక్ ని కోరడం జరిగింది.

# న్యూ నాగోల్ కాలనీలో బాక్స్ డ్రైనేజ్ నాళాలు మరమ్మతు పనులు పరిశీలించిన కార్పొరేటర్ పవన్ కుమార్.



ప్రజావినికిడి,(కొత్తపేట):
బుధవారం రోజు న్యూ నాగోల్ కాలనీలో బాక్స్ డ్రైనేజ్ నాళాలు మరమ్మతు పనులు పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అనంతరం నాళాలో ఉన్న మట్టినంత బయటకు తీయించాలని,వర్షపు నీరు సజావుగా వెళ్ళేలా పూడికలు తీయాలని ఎ ఈ మాత్రు నాయక్ ని కోరడం జరిగింది.డ్రైనేజీ నాళాల మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేసేలా చూడాలని తెలియజేశారు. వారితో పాటు రవీందర్,తోట మహేందర్ యాదవ్,తదితరులు ఉన్నారు.

# పార్టీలకు అతీతంగా వార్తలు రాయండి..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసిన రజక జర్నలిస్టులు..**

**రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్ గా ఎన్నికైనందుకు సన్మానం..**



ప్రజావినికిడి,(షాద్ నగర్)ప్రతినిధి,రాము,
జర్నలిస్టులు పార్టీలకు అతీతంగా వార్తలు మానవీయ కోణంలో రాయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలంగాణ అసెంబ్లీ ప్రజాపద్దుల చైర్మన్ గా ఎన్నికైనందుకు షాద్ నగర్ రజక జర్నలిస్టులు పూలమాల శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలు వెలికి తీసి వార్తలు రాసే జర్నలిస్టుల సేవలు మరువలేనివని ఏ రంగంలోనైనా రాణించాలంటే ఓపిక పట్టుదల కృషి ఉండాలని అప్పుడే విజయం సొంతం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సాక్షి శ్రీశైలం,ఆంధ్రజ్యోతి సత్యనారాయణ, నమస్తే తెలంగాణ శివ,ప్రజాపక్షం దన్నారం రమేష్,ప్రజా దర్బార్ శ్రీనివాస్, శ్రీనివాస్,దిశ రమేష్(ఆర్కే) తదితరులు పాల్గొన్నారు.ద

# గణనాథుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి..

**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..**

**షాద్ నగర్ పట్టణంలో పలు గణేష్ మండపాల వద్ద పూజలు, అన్నదానం..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
గణనాథుడి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉంటాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలో పలు వినాయక మండపాలలో పూజ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పూజలు అన్నదాన కార్యక్రమాలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్స్ చెట్ల పావని నరసింహ,పిల్లి శారద శేఖర్,బచ్చుల నర్సిములు,మాధురి నందకిషోర్,జిటి శ్రీను, మరియు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు రఘునాథ్ యాదవ్, చీపురి రవి,అడ్డు, అశోక్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# పాతబస్తీలోని విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కె.వి.ఆర్ అందెల..





ప్రజావినికిడి,(జల్ పల్లి):
మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీలోని శ్రీరామ్ కాలనీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు శ్రీరాములు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు కపిల్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు శ్రీధర్ గౌడ్, మనోజ్, శాంత కుమార్,సంతోష్, హరికృష్ణ,సుమిత్, శ్రీనివాస్,షేర్ సింగ్, గణేష్ బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# కొత్తపేట డిసిఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం..





ప్రజావినికిడి,(కొత్తపేట):
డిసిఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం ఈ విధంగానే వినాయకుని నెలకొల్పి ఘనమైన పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం, ఎంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. బుధవారం రోజున వినాయకుని నిమజ్జనం ఉంటుందని అన్నారు.దాదాపుగా 400 నుంచి 500 మంది పైగా, భక్తులు,ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. ఆ విఘ్నేశ్వరుడు, దయవల్ల ప్రజలందరూ బాగుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యాదయ్య, వెంకటేష్,లక్ష్మీనారాయణ, సత్యనారాయణ,శ్రీనివాస్ గౌడ్,కృష్ణ గౌడ్ , ఎల్లేష్,ఐలేష్, తదితరులు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం కల్పించొద్దు..

**అధికారులకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశం..**

**బొబ్బిలిచెరువును సందర్శించిన ఎమ్మెల్యే శంకర్, తదితర పోలీసు అధికారులు..**

**ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాలు జరుపుకోవాలని పిలుపు..**

**నిమజ్జన కార్యక్రమాల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
వినాయక నవరాత్రుల సందర్భంగా నిమజ్జన కార్యక్రమం భక్తులు అంగరంగ వైభవంగా చేపడతారని వారికి ఎలాంటి ఆటంకాలు కల్పించొద్దని పోలీసు, మున్సిపల్,రెవెన్యూ, అగ్నిమాపక శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం ఫరూక్ నగర్ బొబ్బిలిచెరువును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక ఏసిపి రంగస్వామి,సీఐ విజయ్ కుమార్, పట్టణ మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం అధికారులు కల్పించొద్దని హెచ్చరించారు. నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.బొబ్బిలి చెరువు వద్ద రహదారి పరిశీలనతో పాటు గజ ఈతగాళు ,,ప్రమాదాల సమయంలో ఒక బోటు ఏర్పాటు చేయాలని అధికారులను ముందస్తుగా ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వ నిధులతో పాటు తాను కూడా సొంతంగా నిధులు సమకూర్చుతానని భక్తులకు ఎలాంటి ఆటంకాలు కల్పించకుండా పూర్తి భద్రత చర్యలు తీసుకోవాలని కోరారు. వినాయక మండపాల నుండి భక్తులు యువకులు పెద్ద ఎత్తున ఇక్కడికి తరలి వస్తారని చెరువు వద్ద వారికి ప్రత్యేకమైన భద్రత ఉండేవిధంగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా చెరువు వద్ద అసౌకర్యంగా ఉన్న కొన్ని సిమెంటు పలకలను తాత్కాలికంగా తొలగించాలని ఆ తర్వాత మళ్లీ పెట్టుకోవచ్చని ఈ సందర్భంగా సూచించారు.నిమజ్జన కార్యక్రమాలు పూర్తయ్య వరకు అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలన్నారు. భక్తులు కూడా అన్ని శాఖల అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య, పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం,మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, కౌన్సిలర్ సర్వర్ పాష, సీనియర్ నేత అగ్గనూరు బస్వమప్ప, మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి భార్గవ కుమార్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగ్రాతి బాలరాజు గౌడ్,మాజీ కౌన్సిలర్ విజయకుమార్ రెడ్డి, కౌన్సిలర్ రాయికల్ శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి,ముబారక్ అలీ ఖాన్,సయ్యద్ ఖదీర్, లింగారెడ్డి గూడా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో

**గణేష్ లడ్డూ కైవసం చేసుకున్న ఎండీ సర్వర్ అహ్మద్..**




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో గణేష్ లడ్డూ వేలం సందర్భంగా ఎండీ సర్వర్ అహ్మద్ ట్రాఫిక్ ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ రూ.10,786కి కొనుగోలు చేసిన ఉత్సవ్ మేళా లడ్డూ ను కైవసం చేసుకున్నారు.గణపతి లడ్డూ వేలంలో పాల్గొని లడ్డూను గెలుచుకున్న మీ గొప్ప హృదయానికి మాప్రియమైన ఎండి సర్వర్ కు హృదయపూర్వక అభినందనలుతెలిపిన సిఐ నాగరాజు
ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిఎండీ సర్వర్ అహ్మద్ కు శుభాభివందనాలు తెలిపారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# (హెచ్ఎండిఏ) సర్వర్ డౌన్..!

హైదరాబాద్: సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) సర్వర్ డౌన్ అయింది. దీంతో ఆన్‌లైన్ సేవలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలోనే హెచ్ఎండిఏ వెబ్‌సైట్ కూడా పనిచేయడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే పెండింగ్ ఫైళ్లు పేరుకుపోతున్నాయని దరఖాస్తుదారులు హెచ్ఎండిఏ కార్యాలయానికి క్యూ కడుతుండగా, ప్రస్తుతం సర్వర్ డౌన్ కావడంతో మరింత ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు. సర్వర్ డౌన్ గురించి అధికారులను వివరణ కోరగా గురువారంలోగా సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొనడం గమనార్హం. కాగా, సర్వర్ డౌన్ కావడం తో హెచ్ఎండిఏ వెబ్‌సైట్‌లో నగర వ్యాప్తంగా ఉన్న చెరువుల డేటా కనిపించకుండా పోయింది. నగరంలో ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్న అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చి వేస్తున్న సమయంలో హెచ్ఎండిఏ సర్వర్ డౌన్ కావడం అందులో చెరువుల డేటా కనిపించకుండా పోవడంతో ప్రస్తుతం ఈ అంశం సైతం తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది.

### కమిషనర్ లాగిన్‌లో పేరుకుపోతున్న ఫైళ్లు

%ప్రస్తుతం హెచ్ఎండిఏ కమిషనర్ లాగిన్‌లోనూ పలు ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని క్లియర్




చేయడంలో ఆలస్యం జరుగుతుందని దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు. కమిషనర్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి సర్ఫరాజ్ అహ్మద్ బిజీబిజీగా గడుపుతుండడంతో పాటు ప్రస్తుతం ఆయనకు హెచ్‌జిసిఎల్ అదనపు బాధ్యతలను అప్పగించడంతో హెచ్ఎండిఏ దరఖాస్తులు మరింత ఆలస్యం అవుతున్నాయని దరఖాస్తు దారులు వాపోతున్నారు. ఇదే విషయమై కమిషనర్‌ను కలిసి తమ గోడును విన్నవించుకుందామంటే కూడా ఆయన టైం ఇవ్వడం లేదని మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు వేచి చూసినా ఆయన కలవడానికి సమయం ఇవ్వడం లేదని దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఫోన్‌లోనూ ఆయన అందుబాటులోకి రావడం లేదని ఇలా అయితే దరఖాస్తులను అధికారులు ఎలా క్లియర్ చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. డైరెక్టర్ స్థాయి వరకు దరఖాస్తుదారులను కలుస్తున్నా కమిషనర్‌ను కలవాలంటే తమకు ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని దరఖాస్తుదారులు వాపోతున్నారు.

దాదాపుగా 200 ఫైళ్లు పెండింగ్‌లో%దాదాపుగా 200 ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని హెచ్ఎండిఏ అధికారులు పేర్కొంటుండగా, అసలు ఫైళ్లలో కదలిక లేదని బిల్డర్లు వాపోతున్నారు. హైడ్రా రంగంలోకి దిగినప్పటి నుంచి అసలు ఫైళ్లకు మోక్షం కలగడం లేదని బిల్డర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సైట్‌లను చూడడానికి అధికారులు వచ్చేవారని ప్రస్తుతం హైడ్రా కూల్చివేతలు చేపట్టినప్పటి నుంచి సైట్‌లను చూడడానికి అధికారులు వెనుకంజ వేస్తున్నారని, ఇలా అయితే తాము ఎలా నిర్మాణాలను చేపట్టాలని, ఎప్పుడు కొనుగోలుదారులకు అప్పచెప్పాలని బిల్డర్లు ప్రశ్నిస్తున్నారు. కనీసం తమ ఫైళ్లకు ఎందుకు మోక్షం కలగడం లేదన్న విషయమై కమిషనర్‌ను కలిసి తమ గోడును విన్నవించుకోవాలన్నా ఆయన కూడా తమకు సమయం ఇవ్వడం లేదని, గంటల తరబడి ఆయన ఛాంబర్ ముందు నిలబడినా ఆయన కలవడం లేదని బిల్డర్లు వాపోతున్నారు.

# 262 ఆక్రమణలు నేలమట్టం



హైదరాబాద్: సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: ): హైడ్రా ఇప్పటి వరకు 262 అక్రమనిర్మాణాలను కూల్చివేసి 111.72 ఎకరాల భూమిని రక్షించినట్టు కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. గత రెండు నెలల నుంచి ఔటర్ పరిధిలోని చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులు, నాలాలు, రోడ్లపై చోటుచేసుకున్న అక్రమ నిర్మాణాలను తొలగించినట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇందులో బడాబాబులకు చెందిన అక్రనిర్మాణాలు, పార్కుల కబ్జాలు, రోడ్ల ఆక్రమణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం 23 ప్రాంతాల్లో కూల్చివేతలు చేపట్టగా అందులో 12 చెరువుల్లోని నిర్మాణాలను తొలగించి ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లను పరిరక్షించినట్టు కమిషనర్ తెలిపారు. 5 ప్రాంతాల్లోని పార్కులోకి చొచ్చుకొచ్చిన నిర్మాణాలను తొలగించినట్టు వివరించారు.కూల్చివేతల్లో ప్రధానంగా జీం5. జీం3, జీం2, జీం1 ఫ్లోర్ల భవనాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమీన్‌పూర్ లేక్‌లో చర్యలు తీసుకుని 51.78 ఎకరాలను, రాజేంద్రనగర్ శివరాంపల్లిలోని బూమ్‌రుఖ్ ఉద్ దౌలా చెరువులోని నిర్మాణాలను నేలమట్టం చేసి 12 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామనీ, సున్నం చెరువు(మాదాపూర్)లో 10 ఎకరాలను, గండిపేట్ పరిధిలోని ఖానాపూర్‌లో 8.75 ఎకరాలను, గండిపేట్ చిల్కూర్‌లో 6. 5 ఎకరాలను, తుమ్మిడికుంటలోని ఎన్ కన్వెన్షన్‌లో నిర్మాణాలను తొలగించి 4.9 ఎకరాలను, గాజులరామారంలోని చింతల్ చెరువులో ఆక్రమణలు తొలగించి 3.5 ఎకరాల భూమిని స్వాధీనం, మల్లంపేట్ చెరువులోని నిర్మాణాలను తొలగించి 2.50 ఎకరాలను స్వాధీనం చేసుకున్నట్టు కమిషనర్ రంగనాథ్ వివరించారు.

# చీరెలు, గాజులు.. బూట్లు

- ఫిరాయింపులపై తీవ్రస్థాయికి చేరిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మాటల యుద్ధం
- పార్టీ మారిన ఎంఎల్ఏలకు చీరెలు, గాజులు పంపిస్తామన్న బిఆర్ఎస్ ఎంఎల్ఏ పాడి కౌశిక్‌రెడ్డి
- చెప్పుదెబ్బలు తప్పవని హెచ్చరించిన మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ శోభారాణి

హైదరాబాద్: సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: బిఆర్ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సొంతపార్టీ ఎమ్మెల్యేలపైన నిప్పులు చెరిగి వారిపైన తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో పాటు వారికి చీర, గాజులు పంపించారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చీర, గాజులు కొనుక్కొని, వాటిని వేసుకుని నియోజకవర్గాలలో పర్యటించాలంటూ ఫిరాయింపు ఎమ్మెల్యేలను



ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### దానం బిచ్చగాడు.. కడియం మోసగాడు

పూటకో పార్టీ మార్చే దానం నాగేందర్ బిచ్చగాడు.. చీటర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలంటూ కేపీ వివేకానందతో కలిసి ఆయన అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులను కలిశారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు ఉపఎన్నికలు వస్తాయని భయపడిపోతున్నారన్నారు. తీర్పు ను అమలు చేయాలని తెలంగాణ హైకోర్టు నాలుగు వారాల సమయం ఇచ్చిందని గుర్తు చేశారు. చర్యలు తీసుకోకుంటే సుమోటోగా కేసు స్వీకరిస్తామని హైకోర్టు చెప్పిన విషయాన్ని నరసింహాచార్యులకు వివరించారు. ఆలస్యం చేయకుండా తక్షణమే వారిపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు.

### కౌశిక్‌రెడ్డికి శోభారాణి హెచ్చరిక

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరోసారి వివాదాస్పదంగా మారారు. బీఆర్ఎస్ ను వీడిన ఎమ్మెల్యేలకు చీర, గాజులు పంపుతున్నానని వాటిని వేసుకోవాలని ఆయన చేసిన వ్యాఖ్యలపై మహిళా కాంగ్రెస్ నేతలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన మహిళా కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మహిళలను కించపరచడం మానుకోవాలని, మరోసారి ఆడవారిని కించరుస్తూ మాట్లాడేతే చెప్పుదెబ్బలు తప్పవని మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభారాణి హెచ్చరించారు.

ఈ సందర్భంగా లైవ్ లో చెప్పును చూపిస్తూ వార్నింగ్ ఇచ్చారు. రాజకీయాల్లో మహిళలను అవమానించేలా మాట్లాడటం మంచి పద్ధతి కాదని, రాష్ట్ర ఉద్యమంలో అగ్రభాగాన పోరాడింది మహిళలేనన్నారు. మరోసారి చీరలు గాజులు చూపిస్తే కౌశిక్ రెడ్డి చెప్పు దెబ్బలు తినాల్సి వస్తుందని హెచ్చరించారు. మహిళలను కించపరిచేలా మాట్లాడిన పాడి కౌశిక్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని అలాగే, పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుని ఆయనను విచారణకు పిలవాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి దరిద్రపు గొట్టు చరిత్ర అందరికి తెలుసని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత అన్నారు. పాడి కాశిక్ రెడ్డికి పాడే ఎక్కే సమయం వచ్చిందని దుయ్యబట్టారు

# ఆయుష్మాన్ భారత్ పై కీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర క్యాబినెట్



హైదరాబాద్: సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో కేంద్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 70 ఏళ్లు, ఆ పైబడిన వారికి కూడా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం వర్తింపజేయాలని నిర్ణయించారు.

ఆయుష్మాన్ భారత్ ద్వారా 6 కోట్ల మంది వృద్ధులకు లబ్ధి చేకూరనుంది. ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించనున్నారు. రూ.10,900 కోట్లతో పీఎం ఈ-డ్రైవ్ పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు పీఎం ఈ-డ్రైవ్ పథకాన్ని తీసుకువచ్చారు. పీఎం ఈ-డ్రైవ్ ద్వారా దేశవ్యాప్తంగా 88,500 చార్జింగ్ స్టేషన్లకు తోడ్పాటు లభించనుంది. ఇక, జలవిద్యుత్ ప్రాజెక్టుల కోసం రూ.12,461 కోట్ల కేటాయింపునకు క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. జలవిద్యుత్ ప్రాజెక్టుల ద్వారా 31,350 మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి కీలక పదవి.!




**అమరావతి సెప్టెంబర్ 11,(జర్నలిస్ట్ వార్త):సెప్టెంబర్ 11:**ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ ఛైర్మన్ గా టీడీపీ నేత, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎన్నికయ్యారు. ఢిల్లీలో జరుగుతున్న2వ ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ లో 40 దేశాల సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ దేశం తరఫున దక్కిన ఈ గౌరవాన్నిబాధ్యతగా స్వీకరిస్తానని తెలిపారు. విమానయాన రంగాన్ని ప్రజలకు మరింతగా అందుబాటులోకి తెచ్చేందుకు,సభ్యదేశాల మధ్య రవాణాను సులభతరం చేసేందుకు కృషిచేస్తానని వెల్లడించారు.


# కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

**- ముదిరాజ్ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్**



వరంగల్, సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: హైకోర్టు ఇచ్చిన తీర్పుకు బుధవారం నర్సంపేట పట్టణంలోని జ్యోతిభాపూలే ప్రాంగణం వద్ద కుల సంఘం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని, ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించి, హైకోర్టుకు ప్రభుత్వం వివరణ ఇచ్చిందని తెలిపారు. బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న పోరాటం ఫలించిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఇచ్చిన 3 నెలల గడువులో ప్రభుత్వం బీసీ గణన పూర్తి చేయాలని డ్యాగల శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల, గ్రామీణ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ పై దాడి




హైదరాబాద్: సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై జరిగిన దాడి దేశం మొత్తాన్ని కదిలించింది. ఒక్క బెంగాల్ మాత్రమే కాదు దేశవ్యాప్తంగా డాక్టర్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ప్రాణాలు పోసే డాక్టర్లు ఒక రోజు సమ్మె చేశారు.

కేంద్రం హామీ ఇవ్వటంతో విరమించారు.ఆ ఘటన మరవక ముందే హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ పై దాడి జరిగింది. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ విభాగంలో వైద్య సేవలు అందిస్తున్న మహిళా జూనియర్ డాక్టర్ పై పేషెంట్ బంధువులు దాడి చేశారు. ఆప్రాన్ లాగి, దాడి చేసేందుకు ప్రయత్నించటంతో అక్కడే ఉన్న ఇతర సిబ్బంది అడ్డుకున్నారు. దాడి చేస్తున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో స్పష్టంగా రికార్డయ్యాయి.

డాక్టర్ పై దాడి చేయటంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. పోలీసులకు ఫిర్యాదు చేయటంతో నిందితుడిని అరెస్ట్ చేసి, చిలకలగూడ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఈ దాడి ఘటనను జూనియర్ డాక్టర్లు సీరియస్ గా తీసుకున్నారు. తమకు రక్షణ లేదని, అధిక సమయం అయినా ప్రాణాలు కాపాడాలన్న ఉద్దేశంతో పనిచేస్తుంటే తమ ప్రాణాలే కోల్పోయేలా ఉన్నాం అంటూ మండిపడుతున్నారు. ప్రభుత్వం దీనిపై స్పందించి, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గురువారం ఉదయం నుండి ఆందోళనను ఉధృతం చేసే అవకాశాలున్నాయి.

# రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందొద్దు


**- ప్రతిపక్ష పార్టీల మాయ మాటలు నమ్మొద్దు**

**- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



వరంగల్, సెప్టెంబర్ 11,ప్రజావినికిడి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చుతుందని బుదవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం రుణమాఫీ కార్యచరణ రూపొందించిందన్నారు. అర్హత కలిగిన రైతులందరికి ఖచ్చితంగా రుణమాఫీ జరిగి తీరుతుందని హామీ ఇచ్చారు. రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ప్రతిపక్ష పార్టీల మాయ మాటలు నమ్మి రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ లోని రైతులకు రుణమాఫీ జరగకపోవడానికి బ్యాంక్ అధికారుల తప్పిదాలే కారణమని అన్నారు. ఇండియన్ బ్యాంక్ ఖాతా దారుల అవసరలకు తగ్గట్లుగా ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే 18 వేల కోట్లు రుణమాఫీ చేశారని తెలిపారు. ఇంకా 12 వేల కోట్ల రుణమాఫీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.ఈ సమావేశంలో చిల్పూర్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా జర్నలిస్ట్ కావాలని ఉంది: ఉపాసన



స్టార్ హీరో రామ్‌చరణ్ సతీమణి ఉపాసన ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. సినిమాలపై, సామాజిక అంశాలపై తన అభిప్రాయాన్ని పంచుకుంటుంటారు. అలానే వారి ఫొటోలను కూడా ఎప్పటికప్పుడు షేర్ చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతుంటారు. తాజాగా ఉపాసన ఓ సిరీస్‌కు రివ్యూ ఇచ్చారు. అనన్య పాండే ప్రధానపాత్రలో నటించిన 'కాల్ మీ బే' సిరీస్ తనకు నచ్చిందని పేర్కొన్నారు. ఈ సిరీస్ పోస్టర్‌ను పంచుకున్న ఉపాసన.. ఇది చూశాక తనకు కూడా సోషల్ మీడియా జర్నలిస్ట్ కావాలనే కోరిక కలిగిందంటూ టీమ్‌ను ప్రశంసించారు. ఆ లక్ష్యంతోనే పని చేస్తున్నా.. అప్‌కమింగ్ సినిమాల వివరాలు పంచుకున్న ప్రశాంత్ వర్మ అనన్య పాండే నటించిన ఈ సిరీస్‌పై సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. సారా అలీఖాన్, అలియా, నేహా దుఫియా వారి ఇన్‌స్టాలో ఈ సిరీస్‌పై పోస్ట్‌లు పెట్టారు. ఇలాంటి సిరీస్‌లో నటించినందుకు అనన్యను ప్రశంసిస్తున్నారు. 'నిన్ను చూస్తుంటే గర్వంగా' ఉందని పేర్కొంటున్నారు. 'లైగర్' చిత్రంతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన అనన్యకు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. ఆ సినిమా విజయం సాధించనప్పటికీ ఆమె నటనకు మంచి మార్కులే పడ్డాయి. కొన్ని సంవత్సరాలుగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆమెకు 'కాల్ మీ బే' సక్సెస్‌ను ఇచ్చింది. ప్రస్తుతం ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. కొల్లిన్ డి కున్హా దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ఓ ధనిక మహిళ చుట్టూ తిరుగుతుంటుంది. ధనవంతురాలైన ఓ మహిళ తన సంపదను కోల్పోయిన తర్వాత ఆమె జీవితం ఎలాంటి మలుపు తిరిగింది అనే అంశాన్ని ఇందులో చూపించారు. భర్త విడిచివెళ్లాక ఆమె ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొందో ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. ఇందులో ధనికురాలిగా అనన్య నటన ఆకట్టుకుంది.




# బెల్లంకొండ బిఎస్ఎస్12


టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. వీటిలో బిఎస్ఎస్12ను ఈ ఏడాది జులైలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీని మహేశ్ చందు నిర్మిస్తున్నారు. ఈ సినిమా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సంయుక్తా మీనన్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆమెకు పాత్రకు సంబంధించిన స్టైలిష్, ట్రెండీ లుక్ విడుదల చేశారు. సంయుక్తా మీనన్ ఇందులో సమీర పాత్రలో నటిస్తున్నట్టు పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే టీం క్లారిటీ రానుంది. ఈ మూవీకి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నాడు. దాశరథి శివేంద్ర సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. సంయుక్తామీనన్ శర్వానంద్ 37లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. దియా లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.




# మత్తు వదలరా-2 ప్రచారంలో టీమ్

శ్రీసింహా హీరోగా దర్శకుడు రితేశ్ రానా తెరకెక్కించిన చిత్రం 'మత్తు వదలరా 2'. ఇందులో ఫరియా అబ్దుల్లా, సత్య కీలక పాత్రలు పోషించారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా ప్రచారం కోసం 'మత్తు వదలరా 2' టీమ్ తాజాగా రాజమౌళిని కలిసింది. రాజమౌళిని 'మత్తువదలరా' టీమ్ '÷ూఓః29' అప్‌డేట్ అడగ్గా.. ఆయన ఫన్నీగా స్పందించారు. ఆస్కార్ అవార్డు విజేత ఎమ్.ఎమ్ కీరవాణి తనయుడు శ్రీ సింహా, కమెడియన్ సత్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మత్తు వదలరా 2'. బ్లాక్ బస్టర్ మూవీ 'మత్తు వదలరా'కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రానికి రితేశ్ రానా దర్శకత్వం వహిస్తున్నాడు. క్రైం కామెడీ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాలో జాతి రత్నాలు ఫేం ఫరియా అబ్దుల్లా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాను సెప్టెంబర్ 13న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడటంతో వరుస ప్రమోషన్స్ చేస్తున్నారు. అయితే ఈ సినిమాకు సరిగ్గా ప్రమోషన్స్ అవ్వట్లే అని క్రియేటివ్‌గా ఒక వీడియోను వదిలింది చిత్రయూనిట్. అయితే ఈ వీడియోలో మత్తు వదలరా 2 ప్రమోషన్స్‌తో పాటు మహేశ్ - రాజమౌళి కాంబోలో వచ్చే సినిమాపై కూడా హింట్ ఇచ్చారు.

# ఓటీటీ దూకుడుకు కేంద్రం కళ్లేం!



ఓటీటీ, ఇతర ప్లాట్‌ఫారమ్‌లను నియంత్రించేందుకు స్వయంప్రతిపత్తి సంస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలైంది. కంటెంట్‌ను పర్యవేక్షించేందుకు, నియంత్రించ డానికి ఓ స్వయంప్రతిపత్త సంస్థను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ పిటిషనర్లు కోరారు. పిల్‌లో నెట్‌ఫ్లిక్స్ వెబ్‌సిరీస్ 'ఐసీ 814: ది కాందహార్ హైజాక్' గురించి ప్రస్తావించారు. ఈ వెబ్ సిరీస్‌పై పెద్ద ఎత్తున వివాదం చెలరగేడంతో పాటు నిషేధించాలన్న డిమాండ్లు వస్తున్నాయి. ఈ క్రమంలోనే పలువురు న్యాయవాదులు పిటిషన్లు దాఖలు చేశారు. అసలైన కిడ్నాపర్ల తీవ్రవాద చర్యను తక్కువ చేసి, వారిని కీర్తించేందుకు ఇదో అసహ్యకరమైన ప్రయత్నమని.. 814 దుర్ఘటనను హాస్యాస్ప దమైన కథనంగా మార్చడంతో పాటు, ఉగ్రవాద క్రూరత్వాన్ని కప్పిపుచ్చి హిందూ సమాజాన్ని పరువు తీయడమే లక్ష్యంగా ఉగ్రవాద ఎజెండాను ప్రోత్సహించే ప్రయత్నం చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. సినిమాటోగ్రాఫి చట్ట ప్రకారం సినిమాలో పబ్లిక్ ఎగ్జిబిషన్‌ను నియంత్రించే బాధ్యతను అప్పగించిన చట్టబద్ధమైన ఫిల్మ్ సర్టిఫికేషన్ బాడీ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఇప్పటికే ఉనికిలో ఉన్నాయ ని.. సినిమాటోగ్రాఫ్ చట్టం బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శించబడే వాణిజ్య చిత్రాలకు కఠినమైన ధ్రువీకరణ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. కానీ ఓటీటీ కంటెంట్‌ని పర్యవేక్షించేందుకు, నియంత్రణకు అలాంటి సంస్థలు అందుబాటులో లేవని తెలిపారు. స్వీయ నియంత్రణ పాటించేలా మార్గదర్శకాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, కుటుంబ ఆరోగ్య శాఖ, మహిళా శిశు అభివృద్ధి, రక్షణ మంత్రిత్వ శాఖ, టెలికం రెగ్యులేటరి అథారిటీ ఆఫ్ ఇండియాలను పార్టీలుగా పిటిషన్‌లో చేర్చారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్ డియోలను పర్యవేక్షించడానికి, నియంత్రించడానికి 'సెంట్రల్ బోర్డ్ ఫర్ రెగ్యులేషన్ అండ్ మానిటరింగ్ ఆఫ్ ఆన్‌లైన్ వీడియో కంటెంట్' అనే స్వయం ప్రతిపత్త సంస్థ, బోర్డును ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరింది. మొత్తానికి ఈ వ్యవహారం ఇత వరకూ రావడానికి కారణం ఐసీ 814 చిత్రమని తెలుస్తోంది

# జైహనుమాన్ కోసం భారీగా కసరత్తు


## దర్శకుడు ప్రశాంత్ వర్మ



ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు ప్రశాంత్‌వర్మ సినిమాల కోసం ఎదురు చూస్తున్నారు. ఆయన తర్వాత సినిమాల లిస్ట్ చూసి బాక్సాఫీస్ వద్ద సంచలనం ఖాయమని అంటున్నారు. 'హనుమాన్'తో బ్లాక్‌బస్టర్‌ను సొంతం చేసుకున్న ప్రశాంత్ వర్మ.. దాని సీక్వెల్ పనుల్లో బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. 'జై హనుమాన్' విడుదల తేదీ, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ గురించి వివరాలు పంచుకున్నారు. తన తర్వాత సినిమాల్లో బాలీవుడ్ స్టార్స్ కూడా నటిస్తారా అనే ప్రశ్నకు ఆసక్తికర సమాధానమిచ్చారు. ' ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ కోసం నేను కొందరు బాలీవుడ్ స్టార్స్‌ను కలిశాను. వారితో నా ఆలోచనలను పంచుకున్నాను. ఇందులో వారు కచ్చితంగా భాగమవుతారు. కాకపోతే కాస్త సమయం పడుతుంది. ఎందుకంటే ఈ సినిమాటిక్ యూనివర్స్ ఇంకా ప్రారంభదశలోనే ఉంది. 'జై హనుమాన్' పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 'హనుమాన్' రూ.100 కోట్లు మాత్రమే వసూలు చేసుంటే మేము దాని సీక్వెల్‌ను ఈపాటికి ఎప్పుడో విడుదల చేసేవాళ్లం. కానీ ఆ చిత్రం మా అంచనాలకు మించి కలెక్షన్లు సొంతం చేసుకుంది. దీంతో మా బాధ్యత కూడా పెరిగిందని అన్నారు.'జై హనుమాన్' కోసం ఎంతోమంది కష్టపడుతున్నారు. స్క్రిప్ట్ వర్క్ పనులు జరుగుతున్నాయి. మీ అంచనాలను అందుకునేలా సినిమా ఉంటుంది. అభిమానులు స్క్రీన్‌పై ఏ అంశాలనైతే చూడాలను కుంటున్నారో వాటిని మేము కచ్చితంగా చూపిస్తాం. నటీనటుల ఎంపిక కూడా దాదాపు పూర్తయింది. 'హనుమాన్' సమయంలో మొదట షూటింగ్ చేసి తర్వాత వీఎఫ్ఎక్స్ పనులు ప్రారంభించాం. కానీ, దీని సీక్వెల్‌కు మాత్రం వీఎఫ్ఎక్స్ పనులు ముందే సిద్ధం చేస్తున్నాం. దీనివల్ల పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఎక్కువ సమయం పట్టవు. జై హనుమాన్' కంటే ముందు 'అధీరా' వస్తుంది. దీనితో పాటు మరో రెండు సినిమాలకు కూడా పనిచేస్తున్నాం. ఇతర దర్శకులు కూడా వీటి కోసం వర్క్ చేస్తున్నారు. ఈ నెలలో దీని షూటింగ్ ప్రారంభించే అవకాశముంది. ప్రతి సంవత్సరం కనీసం ఒకటి, రెండు సినిమాలు విడుదల చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం అని అన్నారు. ప్రశాంత్ వర్మ లైనప్‌లో తాజాగా మోక్షజ్ఞ సినిమా చేరిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు ఎప్పుడు పంచుకుంటారా అని అభిమానులు ఆసక్తిగా ఉన్నారు.

# శర్వా 37: సమ్యూక్తా 'దియా' అవతారం

టాలీవుడ్‌లో స్టార్ హీరో శర్వానంద్ 37వ సినిమా ప్రస్తుతం గ్యాప్ లేకుండా షూటింగ్ జరుపుకుంటోంది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సమర్పణలో రామబ్రహ్మం సుంకర నిర్మాణం చేస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త స్టోరీ లైన్ తో రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 'సమజవరగమన' లాంటి హాస్యప్రధానమైన చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న రామ్ అబ్బరాజు, ఈ సినిమా ద్వారా మరొక ఫన్ రైడ్‌కు సిద్ధమవుతున్నాడు. ఈ చిత్రంలో శర్వానంద్‌కు జోడీగా ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. సాక్షి వైద్య, సంయుక్త ఇందులో హీరోయిన్లుగా కనిపించనున్నారు. సంయుక్త పుట్టిన రోజు సందర్భంగా, ఆమె పాత్రకు సంబంధించి 'దియా' అనే పాత్ర పరిచయం చేస్తూ ప్రత్యేక పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో సంయుక్త సంప్రదాయ నృత్య దుస్తుల్లో, రెండు దీపాలతో తన అద్భుతమైన నర్తన శైలిని చూపిస్తూ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ఆమె చేతిలో ఉన్న దీపాల కాంతిలో ఆమె అందం మరింత వెలుగుతుండటంతో, ఆమెకు చెందిన పాత్రపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచేలా ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో భాగమైన సాంకేతిక నిపుణుల బృందం కూడా విశేషమైనది. విశాల్ చంద్ర శేఖర్ సంగీతం సమకూరుస్తుండగా, జ్ఞాన శేఖర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. భాను బోగవరపు కథను అందించగా, నందు సవిరిగాణా డైలాగ్స్ రాశారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, నిర్మాతల విషయానికి వస్తే అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరిస్తుండగా, కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. ఈ చిత్రం కేవలం కామెడీ తో మాత్రమే కాకుండా శర్వానంద్ కేరెక్టర్‌లో ఒక న్యూ డిఫరెంట్ మూవీ అని మేకర్స్ చెబుతున్నారు. శర్వానంద్ ఫ్యాన్స్ మాత్రమే కాకుండా, సినీ ప్రేమికులు కూడా ఈ సినిమాలోని ఫన్, ఎంటర్‌టైన్‌మెంట్ కాంబినేషన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక, సంయుక్త 'దియా' పాత్రతో ఈ సినిమాలో అందమైన స్థానం సంపాదించుకోనుందని అనిపిస్తోంది. ఇండస్ట్రీలో సంయుక్త జెట్ స్పీడ్ లో క్రేజ్ అందుకుంది. విరుపాక్ష సక్సెస్ అనంతరం ఆమెకు అవకాశాలు మరింత పెరిగాయి. ఇక ప్రస్తుతం శర్వా సినిమాతో పాటు హిందీ, మలయాళంలో కూడా సినిమాలు చేస్తోంది. నిఖిల్ తో చేస్తున్న స్వయంభూ పాన్ ఇండియా ప్రాజెక్టుగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మరి ఆ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613